క్లుప్తంగా

ఎమ్మెల్యేను కలిసిన గుత్తా అమిత్‌రెడ్డి



ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో గుత్తా అమిత్‌రెడ్డి, గుత్తా జితేందర్‌రెడ్డి

మిర్యాలగూడ : ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కుమారుడు గుత్తా అమిత్‌రెడ్డి, సోదరుడు గుత్తా జితేందర్‌రెడ్డిలు మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. వారి వెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, సైదులుబాబు, చిలుకూరి సత్యనారాయణ పాల్గొన్నారు.

కవులు రచయితలపై దాడులను ఖండించాలి

మిర్యాలగూడ అర్బన్ : వరంగల్ లోని కాకతీయ యూనివర్శిటీలో 'లౌకిక విలువలు, సాహిత్యం' అనే అంశంపై సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం సదస్సులో పాల్గొన్న కవులపై ఏబీవీపీ మతోన్మాద శక్తులు దాడి చేయడాన్ని డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ముడావత్ రవినాయక్ అన్నారు. మంగళవారం ఆయన స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కవులపై దాడి చేసిన అరాచక శక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు పతాని శ్రీను, బాబునాయక్, నాగేందర్, వినోద్, పల్లా బిక్షం, వదూద్, శ్రీను, ఆశ్వీరాదం, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులపై అవగాహన

మిర్యాలగూడ టౌన్ : పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులపై బుధవారం స్థానిక ఏఆర్‌సీ గార్డెన్‌లో పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ హరిబాబు అన్నారు. మంగళవారం స్థానింగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకునేలా ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం(డీఆర్‌సీ)లో బ్యాలెట్ బాక్స్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా పోలీస్ సిబ్బంది, అధికారులు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో బాక్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సెక్టోరియల్ ఆఫీసర్, రూట్ ఆఫీసర్, పీవో, ఏపీవో, పీపీఓ పోలిస్ సిబ్బందితో మాత్రమే 4, 5వ తేదిలలో ఓటర్లు ఇంటింటికి వెళ్లి ఓటును వేయించుకుంటారని అన్నారు.

ఉద్యోగ సర్వీస్‌కు న్యాయం చేయాలి

మిర్యాలగూడ : ఉద్యోగ సర్వీసు రిజిస్టర్‌లో మూడేళ్ల వయస్సు తక్కువ పడిన తనకు న్యాయం చేయాలని, హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని పంచాయతీరాజ్ రిటైర్డ్ డీఈ కోదాటి శ్యామ్‌సుందర్ కోరారు. మంగళవారం పట్టణంలోని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోర్టు ఆదేశాలను అమలు చేయని ఉన్నతాధికారులపై చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ కోర్టులో ప్రైవేట్‌గా తాను ఫిర్యాదు చేశానన్నారు. దీనిపై కోర్టు సైతం మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులకు నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించిందన్నారు. అన్ని కోణాల్లో పరిశీలించిన తరువాత తనకు న్యాయం చేయాలని, కోల్పోయిన సర్వీసుకు సంబంధించిన బకాయిలు చెల్లించాలని కోరారు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

అడవిదేవులపల్లి : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని తెలంగాణ పీసీసీ మాజీ రాష్ట్ర కార్యదర్శి దీరావత్ స్కైలాబ్‌నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని బంగారికుంట తండాలో బంగారి మైసమ్మ జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ఈ క్రీడలను నిర్వహించడం వలన రెండు గ్రామాల మధ్య సత్సంబంధాలు మరింత పెరుగుతాయని, ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సూర్యానాయక్, పుల్సింగ్‌నాయక్, బాలునాయక్, అశోక్‌నాయక్, శ్రీను, స్వామినాయక్, బంగారు, మోతిలాల్, పర్సు నాయక్, చంప్ల, రమేష్, చిరంజీవి, రాంబాబు తదితరులున్నారు.

జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో విద్యార్థి ప్రతిభ

దేవరకొండ : మండల పరిధిలోని కోల్‌ముంతల్‌పహాడ్ మహాత్మా జ్యోతిరావుపూలే బాలుర గురుకుల కళాశాలకు చెందిన ప్రణీత్‌కుమార్ జాతీయస్థాయి జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాడు. ఏప్రిల్ 28నుంచి 30వరకు కర్ణాటక రాష్ట్రం టుంకూరులో నిర్వహించిన జాతీయస్థాయి జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో తెలంగాణ టీం తరఫున పాల్గొని వెండి పతకం సాధించినట్లు ప్రిన్సిపాల్ రజిత తెలిపారు. జాతీయస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ప్రణీత్‌కుమార్‌ను సాఫ్ట్‌బాల్ కోచ్ పృథ్వీరాజ్, అధ్యాపక బృందం అభినందించారు.

టెన్త్ ఫలితాల్లో సర్కారు స్కూళ్ల సత్తా

హాలియా : రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన పదో తరగతి ఫలితాల్లో అనుముల మండలంలోని సర్కారీ స్కూళ్ల విద్యార్థులు సత్తా చాటారు. అదే విధంగా హాలియా పట్టణంలో కొనసాగుతున్న తుమ్మడంకు చెందిన మహాత్మా జ్యోతిరావుపూలే బీసీ వెల్ఫేర్ బాలికల పాఠశాలకు చెందిన 14మంది విద్యార్థినులు 10/10 జీపీఏ సాధించారు. వీరిలో ఎస్‌కె నౌషిన్, నందిని, ప్రణతి, బానుశ్రీ, కె.స్పందన , ఉషశ్రీ, ఏ. దీపిక, సాయిశ్రీ, ఎం. హిందూ, వెన్నెల, దుర్గ, యామిని, సంగీత, జి స్పందన ఉన్నారు. ఆ పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించింది. అలాగే మండలంలోని యాచారం, చల్మారెడ్డిగూడెం పులిమామిడి, మారేపల్లి పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణ సాధించాయి. హాలియా ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని రమ్యశ్రీ, తారకరూప 10/10, అదే విధంగా మారేపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని కె శృతి 10/10 జీపీఏ సాధించారు.



సందీప్ నాగార్జునసాగర్



ఆదిత్య నాగార్జునసాగర్



సాయిభార్గవి నాగార్జునసాగర్



ఎస్‌కె నౌషిన్ హాలియా



నందిని హాలియా



ప్రణతి హాలియా



సర్దార్ తిరుమలగిరి



నందు తిరుమలగిరి



అమూల్య తిరుమలగిరి



హేమ తిరుమలగిరి



బానుశ్రీ హాలియా



దుర్గ హాలియా

త్రిపురారంలో 97 శాతం ఉత్తీర్ణత

త్రిపురారం : మండలంలో 377 మంది విద్యార్థులకుగాను 367 మంది పాసై 97 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఉందని త్రిపురారం ఎంఈఓ బాలాజీ నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల వ్యాప్తంగా ముగ్గురు వి ద్యార్థులు 10 జీపీఏ సాధించారని పేర్కొన్నారు.

నిడమనూరులో 8 పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత

నిడమనూరు : మండలంలోని 12 ప్రభుత్వం పాఠశాలల్లో 8 పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయి. ఆదర్శ పాఠశాల విద్యార్థిని గుండెబోయిన భార్గవి 9.8 జీపీఏ సాధించి మండలంలోనే టాపర్‌గా నిలిచింది. అలాగే మండలంలోని ఎర్రబెల్లి, ఉట్కూరు, తుమ్మడం, ముకుందాపురం, నారమ్మగూడెం, రాజన్నగూడెం, నిడమనూరు ఆదర్శ పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయి. ముప్పారం 89 శాతం, నిడమనూరు 91శాతం, కేజీబీవీ 95శాతం ఫలితాలు సాధించాయని ఎంఈఓ బాలునాయక్ తెలిపారు.

పెద్దవూరలో..

పెద్దవూర: పదో తరగతి ఫలితాల్లో మండలంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్‌రెడ్డి తెలిపారు. ఆ పాఠశాలకు చెందిన రమావత్ సిపాయినాయక్ 10 జీపీఏ సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా మండల కేంద్రంలోని శాంతినికేతన్ గురుకుల పాఠశాలలోనూ వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎన్.శివకుమార్, ఆర్ అంజిలు 9.8 జీపీఏ వచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా జెడ్పీహెచ్ఎస్ చలకుర్తిలో 15 మందికి 12 మంది, జెడ్పీహెచ్ఎస్ పెద్దగూడెంలో 32కు 26, జెడ్పీహెచ్ఎస్ పెద్దవూరలో 120కి 113, జెడ్పీహెచ్ఎస్ పులిచర్లలో 29కు 27, కేజీబీవీలో 46కు 44, ఆశ్రమ పాఠశాలలో 11కు 10, విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ ఎల్.బాలునాయక్ తెలిపారు.



జి. భార్గవి నిడమనూరు

పది ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : పదో తరగతి ఫలితాల్లో తిరుమలగిరి మండలంలో మూడు జెడ్పీహెచ్ఎస్, కేజీబీవీ పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణ సాధించినట్లు ఎంఈఓ తరిరాము మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆర్. సర్దార్ 10జీపీఏ, ఎ. నందు 10 జీపీఏ సాధించారు. కేజీబీవీకి చెందిన ఎస్.అమూల్య 9.7జీపీఏ, బి.హేమ 9.7జీపీఏ మార్కులు సాధించినట్లు ఆయా పాఠశాలల హెచ్ఎంలు తెలిపారు.

గుర్రంపోడు : మండలంలో పదోతరగతి ఫలితాల్లో 10 ప్రభుత్వ పాఠశాలల్లో 268 మంది విద్యార్థులకుగాను 251 మంది విద్యార్థులు 93.65 శాతం ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీ, నడికూడ, పోచంపల్లి పాఠశాలలు నూరుశాతం ఫలితాలు సాధించాయి. మోడల్ స్కూల్‌లో 100 మంది విద్యార్థులకుగాను 94 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు, కేజీబీవీలో 24 మందికి 24 మంది, గుర్రంపోడు జెడ్పీహెచ్ఎస్‌లో 22 మందికి 20 మంది, కొప్పోలులో 16 మందికి 14 మంది, నడికూడలో 8 మందికి 8 మంది, చేపూరులో 10 మందికిగాను 9 మంది, పాల్వాయిలో 18 మందికిగాను 17 మంది, పిట్టలగూడెంలో 35 మందికిగాను 31 మంది,తేనపల్లిలో 13మందికిగాను 12 మంది, పోచంపల్లిలో 22 మందికిగాను 22 మంది ఉత్తీర్ణత సాధించారు. సరిత (మోడల్ స్కూల్), సంధ్యారాణి(కేజీబీవీ)లు 9.2 గ్రేడు సాధించారు.

నాగార్జునసాగర్ : పదో తరగతి పరీక్ష ఫలితాలలో హిల్‌కాలనీలోని మహాత్మా జ్యోతిరావుపూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల గురుకుల (బాలుర) విద్యాలయంలోని విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. వై.సందీప్, పి.ఆదిత్య అనే విద్యార్థులు 10జీపీఏ సాధించారు. టీఎస్‌జెస్‌కో, డీఏవీ హైలాన్‌కాలనీ పాఠశాలలో వందశాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. జి.సాయిభార్గవి 10జీపీఏ సాధించింది. హైలాన్‌కాలనీలో ప్రభుత్వ ఆదర్శ ఉన్నత పాఠశాలలో 98శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

దేవరకొండ : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో దేవరకొండకు చెందిన ప్రభుత్వ, పలు ప్రైవేటు విద్యా సంస్థల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. దేవరకొండ మండల పరిధిలోని తెలంగాణ గురుకుల గిరిజన బాలికల కళాశాలకు చెందిన స్పందన, సౌందర్య, కావేరి, సోనియా 10జీపీఏ సాధించారు. మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలకు చెందిన సాయికిరణ్, మైనార్టీ గురుకుల బాలుర పాఠశాలకు చెందిన సిహెచ్.అఖిల్ 10జీపీఏ సాధించారు. ప్రతిభ కనబర్చి విద్యార్థులను హెచ్ఎంలు, ఉపాధ్యాయులు అభినందించారు.



సాయికిరణ్ దేవరకొండ



స్పందన దేవరకొండ

దిండి : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికలు), మండల పరిధిలోని రహమంతాపూర్ జెడ్పీహైస్కూళ్లలోని విద్యార్థులుసత్తా చాటి 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని 11 ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 370 మంది విద్యార్థులకుగాను 354 మంది పాసయ్యారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలోని ఎం.అక్షిత, స్థానిక గురుకుల పాఠశాలలో కె.అఖిల, డి.అఖిల, పి.పల్లవి, ఆర్.వైష్ణవిలు 9.7 జీపీఏ మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ఉపాధ్యాయులు, వారి తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

పదిలో మెరుగైన ఫలితాలు

పెద్దఅడిశర్లపల్లి : పదవ తరగతి ఫలితాల్లో పీఏపల్లి మండలంలో విద్యార్థులు మెరుగైన ప్రతిభ చాటారు. మండలంలో మొత్తం 336 మందికి గాను 336 మంది పదవ తరగతి పరీక్షలు రాయగా 330 మంది ఉత్తీర్ణత సాధించారు. పీఏపల్లిలో జెడ్పీహెచ్ఎస్, వద్దిపట్ల కేజీబీవీ, జెడ్పీహెచ్ఎస్ అజ్మాపురం పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని పుట్టంగండి డీఏవీ పాఠశాలకు చెందిన వి.అరవింద్ 10 జీపీఏ సాధించారు. మోడల్ స్కూల్‌కు చెందిన కె.కార్తిక్, జెడ్పీహెచ్ఎస్ పీఏపల్లికి చెందిన నిహారిక, జెడ్పీహెచ్ఎస్ అజ్మాపురానికి చెందిన ఆర్ దినేష్‌లు 9.7 జీపీఏ సాధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఆయా పాఠశాలల యాజమాన్యాలు అభినందించారు.



వి. అరవింద్ 10 జీపీఏ

కొండమల్లేపల్లిలో..

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లిలోని ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని ఎ.రిషిత 10 జీపీఏ సాధించగా, ఆ పాఠశాల 100శాతం ఉత్తీర్ణసాధించింది. అలాగే బీసీ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థిని వి. దివ్య 10జీపీఏ, పి. కీర్తన 9.8జీపీఏతో పాటు పాఠశాల వందశాతం ఉత్తీర్ణత సాధించింది. ఎస్టీ బాలిక గురుకుల పాఠశాల 98శాతం ఉత్తీర్ణత సాధించగా ఆ పాఠశాలకు చెందిన కె.ప్రణతి, కె.ధనలక్ష్మి 9.7 జీపీఏ సాధించారు. కొండమల్లేపల్లి జెడ్పీహెచ్ఎస్ 88 శాతం ఉత్తీర్ణత సాధించగా ఆ పాఠశాల విద్యార్థి బి.శివ 9.8జీపీఏ సాధించినట్లు తెలిపారు.



ఎ. రిషిత కొండమల్లేపల్లి



వి. దివ్య కొండమల్లేపల్లి

కేజీబీవీ, మోడల్ స్కూల్‌లో..

చందంపేట: మండలంలోని కేజీబీవీ, నేరేడుగొమ్ము మోడల్ స్కూళ్ల టెన్త్ ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్స్ సుజాత, కవితలు తెలిపారు. నేరేడుగొమ్ము మోడల్ స్కూల్‌లో కె.భావనశ్రీ 9.7 జీపీఏ, ఎల్.రాకేష్ చౌహాన్ 9.5 జీపీఏలు సాధించారు. చందంపేట కేజీబీవీలో శివమ్మ 9 జీపీఏ సాధించినట్లు తెలిపారు.

చింతపల్లి : మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చారు. కుర్రంపల్లి జెడ్పీహెచ్ఎస్ 95శాతం, వెంకటేశ్వర నగర్ జెడ్పీహెచ్ఎస్ 94 శాతం, కుర్మేడు జెడ్పీహెచ్ఎస్ 94, వింజమూరు వందశాతం ఉత్తీర్ణత సాధించగా, గడియగౌరారం జెడ్పీహెచ్ఎస్ 88 శాతం, తీదేడు జెడ్పీహెచ్ఎస్ వంద శాతం, చింతపల్లి 96 శాతం, మోడల్ స్కూల్ 95, కేజీబీవీ 48 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయా పాఠశాలల హెచ్ఎంలు పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

మిర్యాలగూడ : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో దామరచర్ల బాలికల గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థినలు వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ పి.శ్రీదేవి మంగళవారం తెలిపారు. ఆరుగురు 9.8 జీపీఏ, ఏడుగురు 9.7, 13 మంది 9.5జీపీఏ, 55 మంది 9జీపీఏ సాధించినట్లు ఆమె తెలిపారు. స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదోతరగతి ఫలితాల్లో సత్తా చాటినట్లు ప్రిన్సిపాల్ ధర్మనాయక్ తెలిపారు. ఆ పాఠశాలకు చెందిన బాణావత్ స్వామినాయక్, మాలోతు పార్థులు 9.2 జీపీఏ సాధించినట్లు తెలిపారు. 90శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అలాగే బకల్‌వాడీ పాఠశాలకు చెందిన విద్యార్థిని సయ్యద్ సానియా 10జీపీఏ సాధించినట్లు తెలిపారు.

వేములపల్లి : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటినట్లు ఎంఈఓ బాలాజీనాయక్ తెలిపారు. 229 మంది విద్యార్థులకు 223 మంది పాసై 97శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. రావులపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 47 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 45 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. రావులపెంట ఇంగ్లీషు మీడియంలో మద్దుల హారిక, గడ్డమీది ఖుషిలు 9.5జీపీఏ సాధించగా తెలుగు మీడియంలో ఆమనగల్లు విద్యార్థి 9.7, 9జీపీఏను మోడల్ స్కూల్ విద్యార్థి సాధించినట్లు తెలిపారు.



స్వామినాయక్, మిర్యాలగూడ



పార్థు మిర్యాలగూడ



హారిక వేములపల్లి

వందశాతం ఉత్తీర్ణత

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. అయితే ఇంగ్లీష్ మీడియంలో 45 మంది విద్యార్థులు కాగా తెలుగు మీడియంలో 8 మంది ఉత్తీర్ణుల అయ్యారు. ఇంగ్లీష్ మీడియంలో 9.3 గ్రేడ్‌తో కేశబోయిన రూప మొదటి స్థానం రాగా సూరడ అంజిబాబు 9.2జీపీఏతో రెండో స్థానంలో నిలిచాడు. తెలుగు మీడియంలో 8.7 గ్రేడ్‌తో పపావత్ రామకృష్ణనాయక్ మొదటి స్థానం రాగా 8.0 గ్రేడ్‌తో శ్రీరామదాసు రాధిక రెండో స్థానంలో నిలిచినట్లు తెలిపారు. కేజీబీవీలోనూ వందశాతం ఉత్తీర్ణ సాధించారు. వీరిలో మర్రి నందికి 9.3 జీపీఏ, శీలం భువనేశ్వరీ 9.2జీపీ, పిట్టల మౌనిక, వడ్యా సుష్మలు 9.0 జీపీఏ సాధించారు.

మే డేను జయప్రదం చేయాలి

వేములపల్లి : మండల కేంద్రంలో బుధవారం నిర్వహించే మే డే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు రొండి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'మే'డే ఉత్సవాలకు కార్మికులు, కర్షకులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డెగాని సైదులు, సంపత్, మల్లయ్య, వెంకన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

దేవరకొండ : వేసవి నేపథ్యంలో చలివేంద్రాలను పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ మున్సిపల్ కమిషనర్ బాస్కర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద దేవరకొండ పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చేందుకు గాను చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రయాణికులు, పట్టణ ప్రజలు చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రాజు, సిబ్బంది రవి, రమాకాంత్, సుధాకర్, ఇద్దయ్య పాల్గొన్నారు.

రేపటి నుంచి వేసవి క్రీడా శిక్షణ శిబిరం

నాగార్జునసాగర్ : నందికొండ హిల్‌కాలనీలోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో గురువారం నుంచి జూన్ 2వ తేదీ వరకు నెట్‌బాల్, బాస్కెట్‌బాల్ వేసవి క్రీడా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నల్లగొండ జిల్లా నెట్‌బాల్ అసోసియేషన సెక్రెటరీ కిరణ్‌కుమార్ తెలిపారు. ఆరేళ్ల నుంచి 16ఏళ్ల లోపు బాలబాలికలు ఈ శిక్షణ శిబిరంలో పాల్గొనవచ్చాని తెలిపారు. వివరాలకు 91604 94743 నంబర్‌కు ఫోన్ చేయవచ్చని తెపారు. వేసవి శిబిరానికి హాజరయ్యే క్రీడాకారులు ఆధార్‌కార్డు జిరాక్స్, పాస్‌పోర్టు సైజ్ ఫోటో తప్పని సరిగా తీసుకురావాలని తెలిపారు.

బీజేపీ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలి

దేవరకొండ : పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ భారతీయ జనతా పార్టీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకూరి నర్సింహ కోరారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని పలు వార్డుల్లో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సైదిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపాలని ఆయన కోరారు. మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు.మరో మారు మోదీని ప్రధానమంత్రిని చేసేందుకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ వ్యాప్తంగా 400కు పైగా ఎంపీ సీట్లను బీజేపీ గెలవనున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జల్దా భాస్కర్, విజయ్ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

మిర్యాలగూడ : ఎవరో కొంతమంది అధికార దాహంతో పార్టీలు మారుతున్నారని, కాని నిజమైన కార్యకర్తలకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతీ కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. మే డే సందర్భంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించే ర్యాలీలో బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, మాజీ రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు అన్నభీమోజు నాగార్జున, నల్లమోతు సిద్ధార్థ, యడవెల్లి శ్రీనివాస్, బాలాజీనాయక్, ఇలియాస్, గిరి, రఘుమారెడ్డి, శ్రీనివాస్‌రావు, ధర్మపాల్‌రెడ్డి, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత



చెత్త ఎత్తుతున్న వ్యవసాయ కళాశాల విద్యార్థులు

త్రిపురారం : ఇంటితో పాటు తమ చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ప్రత్యేక అధికారులు డాక్టర్ సుమాలిని, డాక్టర్ రంజిత, డాక్టర్ మీనా అన్నారు. మంగళవారం మండలంలోని సత్యనారాయణ పురంలో ప్రొఫెసర్ జయశంకర్ రాష్ట్రవిశ్వవిదాలయం ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాల రాజేంద్ర నగర్ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పంచాయతీ కార్యాలయం, ప్రాథమిక పాఠశాలలోని పిచ్చి చెట్లు తొలగించి, చెత్తను ఎత్తి శుభ్రం చేశారు. అనంతరం పరిశుభ్రతను పాటించాలని ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల విదార్థులు తదితరులు పాల్గొన్నారు.

హాలియా బ్రిడ్జి వద్ద లారీ బోల్తా

హాలియా : అతివేగంగా దూసుకెళ్తున్న ఓ లారీ అదుపుతప్పి ఫల్టీ కొట్టిన ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన పట్టణంలోని హాలియా వాగు బ్రిడ్జి సమీపంలో మంగళవారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హాలియా నుంచి జాతీయ రహదారిపై మిర్యాలగూడ వైపు వెళ్తున్న లారీ హాలియా వాగు వద్ద బ్రిడ్జి ఎక్కే సమయంలో అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ స్తంబాలు, ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మెలను ఢీకొట్టి ఫల్టీ కొట్టింది. ఈ ఘటనలో విద్యుత్ స్థంబాలు, తీగలు, దిమ్మె పూర్తిగా ధ్వంసం కాగా లారీ నడుపుతున్న డ్రైవర్ సయ్యద్ రహీం, క్లీనర్ షేక్ మస్తాన్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలం వద్దకు చేరుకొని బాధితులను చికిత్స నిమిత్తం నల్లగొండలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. లారీ ఢీకొట్టిన ఘటనలో విద్యుత్ స్థంబాలు, పరికరాలు పూర్తి, దిమ్మెలు నష్టం జరిగి సుమారు రూ. 3లక్షల వరకు నష్టం వాటిల్లిందని విద్యుత్ ఏఈ బాలు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో లారీ డ్రైవర్‌పై ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్‌రెడ్డి తెలిపారు.



బోల్తా పడ్డ లారీ

బాధిత కుటుంబానికి పరామర్శ

హాలియా : అనుముల మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన పంగమల్లి అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కొత్తపల్లి గ్రామంలోని బాధిత నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడు పంగమల్లి మృతదేహంపై ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. పరామర్శించిన వారిలో వివిధ పార్టీల నాయకులు రిక్కల ఇంద్రసేనారెడ్డి, ఎంపీటీసీ ఊర్లగొండ వెంకటయ్య, నాయకులు చింతల వెంకటేశ్వర్లు, ఉడుతూరి శ్రీనివాస్‌రెడ్డి, పాదిల శ్రీను, సురభి రాంబాబు, అలుగుల కృష్ణారెడ్డి, పంగ లక్ష్మణ్, గార్లపాటి ఎల్లయ్య, నరేష్, మేకల లింగయ్య, కోటేష్ తదితర నేతలు ఉన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కారానికి కృషి

గుర్రంపోడు : విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి 1104 యూనియన్ కృషిచేస్తుందని ఆ సంఘ నాంపల్లి సబ్‌డివిజన్ అధ్యక్షుడు తిరుగుడు రఘుమోహన్‌రెడ్డి అన్నారు. మే డే ఉత్సవాల సందర్భంగా మండలకేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మంగళవారం 1104 యూనియన్ జెండాను ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడారు. అపరిష్కృత సమస్యల పరిష్కారానికి, కార్మికుల భద్రతకు సంఘం నిరంతరం పోరాడుతుందన్నారు. విద్యుత్ కార్మికులకు అండగా ఉంటూ సమస్యల పరిష్కారంలో సంఘం ముందంజలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకుడు జైపాల్‌రెడ్డి, సంజీవరెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు విఘాతం కలిగిస్తే చర్యలు

కొండమల్లేపల్లి : పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పోలీసు శాఖ తరపున తగిన చర్యలు తీసుకుంటున్నట్లు కొండమల్లేపల్లి సీఐ ధనుంజయ్యగౌడ్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం మండల పరిధిలోని పలువురు రౌడీ షీటర్లను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎన్నికలకు విఘాతం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఎస్ఐ రామ్మూర్తి, సిబ్బంది ఉన్నారు.

ఫిల్టర్ బెడ్ పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలో మంచినీరు రంగు మారి వస్తుందని ప్రజల నుంచి వస్తున్న ఆరోపణలతో మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ త్రిపురారం మండలంలోని నందిపాడ్‌లో ఏర్పాటు చేసిన ఫిల్టర్ బెడ్‌ను మంగళవారం పరిశీలించారు. ఫిల్టర్ బెడ్‌లో చెత్తతో పాటు బురద ఎందుకు పేరుకుపోయిందని, ఇంత బురద ఎలా వచ్చిందని అక్కడ డ్యూటీలో ఉన్న సిబ్బంది కమిషనర్ ప్రశ్నించగా పదేళ్లుగా ఫిల్టర్ బెడ్‌తో పాటు బురద ఎందుకు పేరుకుపోయిందని డ్యూటీలో ఉన్న సిబ్బంది ప్రశ్నించగా 10 ఏళ్లుగా ఫిల్టర్ బెడ్‌లో బురద, చెత్త తీయమని ఎవరూ చెప్పలేదని, దీంతో ఇంత బురద, చెత్త పేరుకుపోయిందని కమిషనర్‌కు సిబ్బంది వివరించారు. తక్షణమే స్పందించిన కమిషనర్ వంద మంది కార్మికులను ఏర్పాటు చేసి స్వయంగా దగ్గర ఉండి ఫిల్టర్ బెడ్‌తో పాటు ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ప్యానల్ బోర్డును మార్పించి వేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పట్టణానికి అందించే నీటిని శుద్ధి చేసిన తరువాత వదలాలని, తాగునీటి విషయంలో ఎలాంటి ఫిర్యాదు రావొద్దని, స్వచ్ఛమైన నీటిని అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పెద్దదేవులపల్లి రిజర్వాయర్, కంపసాగర్ చెరువులలో నీటి మట్టం తగ్గినందున రంగు మారిన నీరు వస్తుందని, ఫిల్టర్ బెడ్‌కు వచ్చిన నీటిని జాగ్రత్తంగా శుభ్రపరిచి పట్టణానికి సరఫరా చేయాలన్నారు. అదే విధంగా నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ప్యానల్‌ను మార్చి మున్సిపల్ సిబ్బంది ట్రాయల్ రన్ వేసిన తరువాత నీటిని పట్టణానికి నీటిని సరఫరా చేశారు.



నందిపాడులో వాటర్ ఫిల్టర్‌బెడ్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలి



పెద్దఅడిశర్లపల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి

కొండమల్లేపల్లి, పెద్దఅడిశర్లపల్లి : వేసవి దృష్ట్యా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తగిన సౌకర్యాలు కల్పించాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు అధికారులకు సూచించారు. మంగళవారం కొండలపల్లి మండలంలోని పెండ్లిపాకల, చిన్నఅడిశర్లపల్లి, పెద్దఅడిశర్లపల్లి మండలంలోని ఘనపురం ధాన్యం కొనుగోలు కేంద్రానలు ఆయన పరిశీలించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యాన్ని సహకార వ్యవసాయ సంఘ సిబ్బంది వద్ద మ్యాచర్‌ను చూసి ఆలస్యం కాకుండా లారీల ద్వారా వారికి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. రైతులకు తారునీరు, నీడ కోసం వసతి కల్పించాలని సూచించారు. అనంతరం స్టేట్ టాస్క్ ఫోర్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో కలిసి ఘనపురంలో ఏర్పాటు చేస్తున్న ఫార్‌బాయిల్డ్ రైస్ మిల్‌ను పరిశీలించారు. ఆయన వెంట స్టేట్ టాస్క్‌ఫోర్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు కమల్‌పాషా, పుల్లయ్యచారి, డీటీసీఎస్ శ్రీనివాస్, సీఈవో తిరుపతిరెడ్డి, పాపిరెడ్డి హబీబ్ తదితరులున్నారు.

ప్రతి వ్యక్తి కళ్లను జాగ్రత్తగా కాపాడుకోవాలి

త్రిపురారం : శరీర భాగాల్లో అతిసున్నితమైన కళ్లను ప్రతి వ్యక్తి జాగ్రత్తగా కాపాడుకోవాలి డాక్టర్ నాగరాజు అన్నారు. మండలంలోని రాగడప గ్రామంలో శాలిని ఆస్పత్రి మిర్యాలగూడ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అవసరమైన వారి కళ్లకు అద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బొల్లంపల్లి శిరిష, మాతంగి త్రివేణి, శిరీష, దనావత్ అశోక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.